ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 07.09.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈరోజు దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న గణేష్ చతుర్థి పండుగ సందర్భంగా రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
2. చెన్నైలోని ప్రతిష్టాత్మక ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో మొత్తం 250 మంది ఆఫీసర్ క్యాడెట్లు, 39 మంది మహిళ ఆఫీసర్ క్యాడట్లు ఈరోజు భారత సైన్యంలోని వివిధ సేవలలోకి ప్రవేశించారు.
3. జమ్మూ కాశ్మీర్లో రెండవ దశ అసెంబ్లీ ఎన్నికల లో 267 నామినేషన్లు చెల్లుబాటు అవ్వగా, 62 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి.
4. ప్రస్తుతం జరుగుతున్న పారిస్ పారాలింపిక్స్ 2024 క్రీడల్లో మన దేశం 6 స్వర్ణాలు, 9 రజతాలు, 12 కాంస్యాలతో మొత్తం 27 పతకాలను గెలుచుకుంది.

## GANESH CHATURTHI

ఈరోజు దేశవ్యాప్తంగా గణేష్ చతుర్థి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. పది రోజుల పాటు ఈ ఉత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా ప్రజలు తమ గృహాల్లో మట్టి వినాయక విగ్రహాలకు పూజలు చేస్తారు. ఈ ఉత్సవాలు గణేష్ నిమజ్జనంతో ముగుస్తాయి. గణేష్ చతుర్థి మహారాష్ట్రలో ఒక ప్రధాన ఆకర్షణ కాగా, ప్రజలు చాలా ఉత్సాహంగా పండగ జరుపుకుంటారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్ , ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రపతి ముర్ము ఒక సందేశమిస్తూ... విజ్ఞానం, జ్ఞానం, శ్రేయస్సుకు గణపతి ప్రతీక అని, ఈ పండుగ మనల్ని వినయం, విధేయతతో నడుచుకునేలా బోధిస్తుందని అన్నారు.

ఉప రాష్ట్రపతి ధంఖర్ తన సందేశంలో... గణేశుడు, జ్ఞానం, శ్రేయస్సు, అదృష్టం స్వరూపుడని, లక్షలాది మంది హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నా రని పేర్కొన్నారు . పండగ సందర్భంగా ఐక్యత, సోదరభావం, నిబద్ధత స్ఫూర్తిని పెంపొందించుకోవాలని ఉప రాష్ట్రపతి దేశ ప్రజలను కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజలు భక్తి శ్రద్ధలతో, ఆనందంగా పండగ జరుపుకోవాలని ప్రధానమంత్రి ఆకాంక్షించారు.

NSD

**VP-UP MP VISIT**

ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్ ఈరోజు ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ , మధ్యప్రదేశ్‌లో సత్నా లోని చిత్రకూట్‌లలో ఒక రోజు పర్యటన కు వెళ్లనున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ జిల్లాలో కొత్త సైనిక్ స్కూల్‌ను ధంఖర్ ప్రారంభించనున్నారు. చిత్రకూట్‌లోని జగద్గురు రాంభద్రాచార్య దివ్యాంగ్ స్టేట్ యూనివర్శిటీలో 'ఆధునిక జీవితంలో ఋషి సంప్రదాయం' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతారు. మధ్యప్రదేశ్, చిత్రకూట్‌లోని దీనదయాళ్ పరిశోధనా సంస్థ వద్ద నానాజీ దేశ్‌ముఖ్ విగ్రహం వద్ద ఉపరాష్ట్రపతి నివాళులర్పిస్తారు.

NSD

**WB - APARAJITA - PREZ**

అపరాజిత బిల్లులోని అనేక లోపాలను ప్రస్ఫుటం చేస్తూ పశ్చిమ బెంగాల్ గవర్నర్ సివి ఆనంద బోస్ రాష్ట్రపతికి ఆ బిల్లును పంపించారు. రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లును హడావుడిగా సిద్ధం చేసారని గవర్నర్ నిన్న సాయంత్రం సామాజిక మాధ్యమ వేదికగా తెలియజేశారు. బిల్లుతో పాటు సాంకేతిక నివేదికను కూడా పంపకపోవడానికి రాష్ట్ర సచివాలయమే బాధ్యత వహించాలని, ఇది వారి వైఫల్యాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు. RG కర్ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్ హత్యాచారం, హత్య ఘటనను గవర్నర్ ప్రస్తావిస్తూ.... బిల్లు కోసం

ఎదురుచూడకుండా బాధిత కుటుంబానికి న్యాయం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.

NSD

**J&K - NOMINATIONS SCRUTINY**

జమ్మూ కాశ్మీర్లో రెండవ దశ అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ పత్రాల పరిశీలన అనంతరం , 267 నామినేషన్లను ఆమోదించగా, 62 నామినేషన్లను తిరస్కరించడం జరిగింది. ఈ పరిశీలన నిన్న జరగగా , ఆరు జిల్లాల్లోని 26 అసెంబ్లీ నియోజకవర్గాలకు , మూడు చొప్పున జమ్మూ కాశ్మీర్ డివిజన్లకు మొత్తం 329 నామినేషన్లు వచ్చాయని జమ్మూ ఆకాశవాణి ప్రతినిధి తెలియజేశారు. నామినేషన్ దాఖలకు ఈనెల 5న గడువు ముగియగా , అభ్యర్థులు ఎల్లుండి వరకు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు. ఈ దశ పోలింగ్ ఈనెల 25న జరగనుంది. రెండో విడత ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది జమ్ము కాశ్మీర్లో రాజకీయ కార్యకలాపాలు, ప్రచారాలు, ర్యాలీలు ముమ్మరంగా సాగుతున్నాయి.

NSD

**CHENNAI - ARMY OTA**

చెన్నైలోని సెయింట్ థామస్ మౌంట్ లోని ప్రతిష్టాత్మక ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో మొత్తం 250 మంది ఆఫీసర్ క్యాడెట్లు, 39 మంది మహిళ ఆఫీసర్ క్యాడట్లు ఈరోజు భారత సైన్యంలోని వివిధ సేవలలోకి ప్రవేశించారు. స్నేహపూర్వక దేశాలకు చెందిన పది మంది ఆఫీసర్ క్యాడట్లు, ఐదుగురు మహిళ ఆఫీసర్ క్యాడట్లు కూడా శిక్షణ పూర్తి చేసుకున్నారు . నూతన ఆఫీసర్ క్యాడెట్ల కవాతును లెఫ్టినెంట్ జనరల్ NS రాజా సుబ్రమణి సమీక్షించారు. నిన్న క్యాడెట్లు వివిధ Acrobat లలో తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఇది వారి శిక్షణకు మరింత ఉత్సాహాన్ని జోడించింది.

NSD

## PALESTINIANS KILLED IN GAZA

గాజా స్ట్రిప్ లోని దక్షిణ ప్రాంతంలో రెండు నివాస గృహాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ జరిపిన బాంబు దాడుల్లో కనీసం 10 మంది పాలస్తీనియన్లు మరణించారని పాలస్తీ న వర్గాలు తెలిపాయి. సెంట్రల్ ఖాన్ యూనిస్ నగరంలోని ఖండీల్ కుటుంబంపై జరిపిన దాడిలో ఐదుగురు పాలస్తీనియన్లు మరణించారు, పలువురు గాయపడ్డారు. కాగా సెంట్రల్ గాజా లోని నుసిరత్ శరణార్థ శిబిరంలోని శహదా కుటుంబంపై చేసిన దాడిలో మరో ఐదుగురు మరణించారు. శిథిలాల కింద ఇంకా చాలామంది చిక్కుకున్నారని Xinhua వార్త సంస్థ తెలియజేసింది.

NSD

### J&K PMG MEET

జమ్మూ కాశ్మీర్లో ప్రాజెక్టు పర్యవేక్షణ బృందం (PMG) పోర్టల్ ద్వారా మౌలిక వసతుల ప్రాజెక్టు అమలు వేగాన్ని సమీక్షిం చే సమావేశానికి ఆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అటల్ దుల్లో అధ్యక్షత వహించారు. ప్రాజెక్టులను సకాలంలో అమలు చేసే ఏజెన్సీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించవలసి ఉందని ఆయన అన్నారు. ప్రాజెక్టుల అమలుకు ఆటంకంగా ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించేందుకు, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. కాగా ఇన్వెస్ట్ ఇండియాకు చెందిన PMG పోర్టల్ ను మౌలిక వసతుల ప్రాజెక్టులలోని సమస్యలను పరిష్కరించేందుకు, పర్యవేక్షణను సులభతరం చేయడానికి రూపొందించారు.

NSD

## RASHTRIYA BAL PURASKAR

2025 సంవత్సరపు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కోసం నామినేషన్లు సమర్పించడానికి చివరి తేది ఈ నెల 15 . ఈ అవార్డుల ప్రదానోత్సవాన్ని ప్రతి సంవత్సరం జనవరిలో మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుంది . ఈ సంవత్సరం డిసెంబర్ 26న వీర్ బల్ దివాస్ సందర్భంగా ఈ అవార్డులను ప్రకటిస్తారు. పిల్లల శక్తి సామర్థ్యాలు , సంకల్పం, ఉత్సాహాన్ని గుర్తించి ప్రోత్సహించేందుకు ఈ అవార్డుల ను అందజేస్తారు. రాష్ట్రీయ

పురస్కార్ అధికారిక వెబ్‌సైట్‌లో 5 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు నుంచి 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు ఈ నామినేషన్లు దాఖలు చేయవచ్చు.

NSD

## PARAGAMES

ప్రస్తుతం జరుగుతున్న పారిస్ పారాలింపిక్స్ 2024 క్రీడల్లో మన దేశం 6 స్వర్ణాలు , 9 రజతాలు, 12 కాంస్యాలతో మొత్తం 27 పతకాలను గెలుచుకుంది. పారా గేమ్స్ చరిత్రలో మన దేశం అత్యుత్తమ పతకాల రికార్డును నమోదు చేసింది. హైజంపర్ ప్రవీణ్ కుమార్ , షూటర్ అవనీ లేఖరా, జావెలిన్ త్రోయర్ సుమిత్ ఆంటిల్ , విలువిద్య క్రీడాకారుడు హర్విందర్ సింగ్, బ్యాడ్మింటన్ ఆటగాడు నితేష్ కుమార్, క్లబ్ త్రోయర్ ధరంబీర్ సైన్ భారత్ తరఫున అత్యున్నత గౌరవాన్ని అందుకున్నారు. పారాలింపిక్స్ లో బంగారు పతకం సాధించిన విలువిద్య క్రీడాకారుడు హర్విందర్ సింగ్, రెండు పతకాలు సాధించిన తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించిన స్ప్రింటర్ ప్రీతి పాల్ రేపు జరిగే క్రీడల ముగింపు వేడుకలో దేశ పతాకధా రణతో కవాతులో పాల్గొంటారు.

NSD

### PREZ, PM - PARALYMPICS SEMA

కాగా, పారాలింపిక్స్ పురుషుల F 57 షాట్ పుట్ పోటీలో కాంస్య పతకాన్ని గెలుచుకున్న భారత పారాలింపిక్ అథ్లెట్ హోకాటో హోటోజే సెమాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. హోటోజే సెమా సాధించిన విజయాన్ని ప్రస్తావిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ... సామాజిక మాధ్యమ వేదికగా అభినందించారు. మందుపాతర పేలుడు నుండి బయటపడిన సెమా , తన తొలి పారాలింపిక్ క్రీడల్లోనే పతకాన్ని గెలుచుకున్న రని, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ముర్ము ఆకాంక్షించారు. కాగా ఈ విజయం దేశానికి గర్వకారణమని ప్రధానమంత్రి మోదీ అన్నారు. అథ్లెట్ అద్భుతమైన బలం , సంకల్పం

అసాధారణమైనవని, భవిష్యత్తులో మరిన్ని విజయాలను అందుకోవాలని ప్రధానమంత్రి ఆకాంక్షించారు. హొకాటో హోటోజే సెమాను నాగాలాండ్ ముఖ్యమంత్రి నెఫ్యూ రియో అభినందించారు. నిన్న జరిగిన పారాలింపిక్ షాట్ పుట్ క్రీడల్లో 14.65 మీటర్ల అత్యుత్తమ త్రో తో, కాంస్య పతకం గెలుచుకున్న నాగాలాండ్ మొదటి వ్యక్తిగా హోటోజే సెమా ఖ్యాతి గడించారు. హొకాటో అంకిత భావం , అద్భుతమైన ప్రయాణం ఈ విజయానికి దారితీసిందని ముఖ్యమంత్రి సామాజిక మాధ్యమ వేదికగా పేర్కొన్నారు.

NSD

**ISRAEL- JENIN OPERATION**

వెస్ట్ బ్యాంక్ నగరం జెనిన్ లో 10 రోజుల పాటు సైనిక చర్య నిర్వహించిన అనంతరం ఇజ్రాయెల్ సైన్యం వెనుదిరిగింది. ఈ సైనిక చర్య సమయంలో ఇజ్రాయెల్ సైన్యం అనేక మంది ఉగ్రవాదులను హతమార్చింది. 40 మందికి పైగా అనుమానితులను అరెస్టు చేసింది . 24 ఆయుధాలను స్వాధీనం చేసుకుందని ఇజ్రాయెలీ ప్రభుత్వ ప్రసార సంస్థ కాన్ తెలియజేసింది. ఇదిలా వుండగా, గత నెల 28న ఇజ్రాయెల్ మిలిటరీ ఆపరేషన్ ప్రారంభమైనప్పటి నుంచి వెస్ట్ బ్యాంక్‌లో 39 మంది పాలస్తీనియన్లు మరణించారని , మరో 150 మంది గాయపడ్డారని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**SWATI DP-I 07.09.2024**

**PREZ, PM - GANESH CHATURTHI**

President Droupadi Murmu and Prime Minister Narendra Modi have greeted the people on the auspicious occasion of Ganesh Chaturthi. In a social media post, President Murmu said that the festival is celebrated with collective gaiety in many parts of the country and presents a beautiful example of social energy. She mentioned that in Indian tradition, Lord Ganesha is considered auspicious and remover of obstacles, and prayed to God to protect everyone from disasters and spread prosperity. Prime Minister Modi also extended his heartiest greetings of Ganesh Chaturthi to all the countrymen and chanted the holy prayer, “Ganpati Bappa Morya!”

**<><>ADARSH/1019**

**SWATI :: HK MP-I 07.09.2024**

**J&K-PMG MEET**

In Jammu and Kashmir, Chief Secretary, Atal Dulloo chaired a meeting to review the pace of implementation of infrastructure projects being monitored through the Project Monitoring Group (PMG) portal.

While chairing the meeting, Chief Secretary emphasized the need to address the issues being faced by implementing agencies to ensure timely completion of projects. He directed the officers to work in a coordinated manner to iron out all issues which are causing hindrances in implementation of projects.

PMG portal of Invest India is a unique institutional mechanism to facilitate resolution of bottlenecks in infrastructure projects and do milestone-based project monitoring of the same.

<><><>**SUNIL KOUL/SRINAGAR/MAIL/0806**

**SANT :: LAXMI DP-I 7.09.2024**

**WB-APARAJITA-PREZ**

West Bengal Governor C V Ananda Bose has sent the 'Aparajita' bill to the President citing a number of loopholes in it. The bill which was passed in the state assembly has been prepared in a hurry, the Governor said in a post on social media last evening. He also held the state secretariat responsible for not sending the technical report along with the bill and said, it is a failure on their part. Referring to the R G Kar issue, the Governor said, it is the duty of the state government to ensure justice for the family of the victim without waiting for the bill.

**<>S. Mandal/KOLKATA/MAIL/1054 hrs.**

**SANT :: LAXMI DP-I 07.09.2024**

**PALESTINIANS KILLED IN GAZA**

At least 10 Palestinians were killed in Israeli bombings targeting two residential houses in central and southern Gaza Strip, said Palestinian sources. Five Palestinians were killed and others injured by Israeli forces while targeting the Qandeel family’s home in central Khan Younis city and another five people were killed when Israeli artillery shelled the Shehada family’s home in the Nuseirat refugee camp in central Gaza. Medical sources said several were still trapped under the rubble, Xinhua news agency reported.

Early on Friday, medical sources reported that 18 Palestinians, including four children, were killed in airstrikes by Israeli warplanes targeting the central Gaza Strip, with one of the strikes hitting tents set up for displaced persons in what the Israeli military claims a "humanitarian safe zone." An ongoing blockade of the Gaza Strip has led to severe shortages of food, clean water and medicine, leaving much of the region in ruins.

<><><> MANAL/IANS/NET/ 1042

**SANT:: LAXMI DP-I 07.09.2024**
**PARAGAMES**

India continues to shine at the ongoing Paris Paralympics 2024 as it has won a total of 27 medals; 6 gold, 9 silver and 12 bronze. The country has already hit its best medal tally in the history of the Para Games.

High jumper Praveen Kumar, shooter Avani Lekhara, javelin thrower Sumit Antil, archer Harvinder Singh, badminton star Nitesh Kumar and club thrower Dharambir Nain are the stars who bagged the top honour for India. Gold medal-winning archer Harvinder Singh and sprinter Preethi Pal, who made history by becoming the first-ever Indian woman to win two medals at the Paralympics, will be the country's flag bearers during the closing ceremony of the Games on Sunday. India's previous best medals tally was in the Tokyo 2020 Paralympics, where the country won five gold.

<><><>MANAL/NET/1150

**SANT DP-I 07.09.2024**
**RASHTRIYA BAL PURASKAR**

The last date for submitting nominations for the Pradhan Mantri Rashtriya Bal Puraskar 2025 is the 15th of this month. The awards are organized by the Ministry of Women and Child Development in January every year and will be announced on the 26th of December this year on Veer Bal Diwas. The awards aim to celebrate the energy, determination, ability, zeal and enthusiasm of the children. The nominations can be filed for children above 5 years and under 18 years of age on the official website of Rashtriya Puraskar.

**<><>BHANU/ANAND/1147**

**SWATI MP-II 07.09.2024**

**ISRAEL- JENIN OPERATION**

The Israeli army withdrew from the West Bank city of Jenin after a 10-day operation. Israeli public broadcaster Kan reported that the Army eliminated several terrorists during the operation, arresting more than 40 suspects, seizing 24 weapons. Meanwhile, the Palestinian Health Ministry said, 39 Palestinians have been killed and about 150 others injured in the West Bank since the start of the Israeli military operation on 28th of last month. The Palestinian Civil Defence announced that more than 25 km of streets and neighbourhoods in Jenin city and its camp were completely destroyed by the army's operation.

**<><><>IANS/MAYUR/0827 HRS**

**SWATI :: HK MP-I 07.09.2024**

**CHENNAI-ARMY OTA**

A total of 258 officer cadets and 39 women officer cadets were commissioned into into various Arms and services of the Indian Army today at the prestigious Officers Training Academy at St.Thomas Mount in Chennai. The training was also completed by ten officer cadets and five women officer cadets from friendly foreign countries. The parade was reviewed by Lieutenant General N.S.Raja Subramani. Following the parade, the pipping ceremony which was attended by the parents of the cadets and the guests echoed signs of bravery and commitment. Yesterday, the cadets had displayed their skills in various acrobats which added colour and fervor to the completion of their training.

**JOY/CHENNAI/MAIL/0742**